శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసిపి బలపరిచిన అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, సచివాలయ మండల కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ సురేష్ బాబు కోరారు. బుధవారం మండలంలోని వెలిగండ్లలో ఇల్లు తిరుగుతూ శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలను అందిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థి గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పిఎంసి చైర్మన్ ఆకుల రవికుమార్, నాని ఆదిరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

చెట్టును ఢీకొన్న కారు
తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని చెర్లోపల్లి సమీపంలో కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటన బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు రహదారి గుండా వెళ్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అదృష్టవశాత్తు కారులోని ఎయిర్ బెలూన్స్ తెరుచుకున్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం.

'ఒయాసిస్'లో మహిళలకు సత్కారం

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళా దినోత్సవం సందర్భంగా ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన మహిళలను ఒయాసిస్ ఫెర్టిలిటీ హాస్పిటల్ వైద్యులు ఘనంగా సత్కరించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశ్వసనీయ సంతానోత్పత్తి గొలుసుకట్టు సంస్థలలో ఒకటైన ఒంగోలు ఒయాసిస్ ఫెర్టిలిటీ తొలి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన జంటలను సత్కరించేందుకు సామూహిక సీమంతం కూడా నిర్వహించింది. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత పాల్గొన్నారు. గంగాడ సుజాత ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐవిఎఫ్ ద్వారా గర్భం దాల్చిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. సంతానలేమిని అధిగమించడానికి అధునాతన చికిత్సా ఎంపికలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి మరియు మహిళలు సరైన అడుగు వేయడం ద్వారా సంతానలేమి సంబంధించిన అన్ని అడ్డంకులను అధిగమించడం చాలా ముఖ్యం.ఒంగోలులోని ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్ మరియు ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ దీపికా బొప్పన మాట్లాడుతూ, "మా మొదటి వార్షికోత్సవం సందర్భంగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, తల్లులు కాబోతున్నవారందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర కౌన్సిలర్ తాడి కృష్ణలత,రిమ్స్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ డాక్టర్ స్వరాజ్య లక్ష్మీ, రిమ్స్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, ఒయాలసిస్ కన్సల్టెండ్ డాక్టర్ దీపికా బొప్పన, సెంటర్ మేనేజర్ యామిని తదితరులు పాల్గొన్నారు.

రజక విద్య సేవా సంఘం డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల్లోని స్థానిక శివసదనలో రజక విద్య సేవ ఆధ్వర్యంలో పీవీ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల మండల రజకుల సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. బుధవారం సమావేశంలో 2023 రజక విద్య సేవా సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ క్రమంలో చంద్ర కుమార్ మాట్లాడుతూ రజకులమైన మనం ఆర్థికంగా, వెనుకబడి ఉన్నామని, మన పిల్లల పరిరక్షణ కోసం వారి భవిష్యత్తు కోసం రజక విద్య సేవ సంఘం ఏర్పాటు చేసి, ప్రకాశం జిల్లాలో ఎనలేని సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు, రజకులలో స్ఫూర్తి నింపి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రజక విద్య సేవా సంఘం తరఫున, ప్రకాశం జిల్లా పరిధిలో పెను మార్పులు తీసుకుని వచ్చి రజకుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్సై కొన్నే ప్రసాదరావును పెద్ద దోర్నాల రజక సేవ సంఘం నాయకులు, శ్రీనివాసులు, మిరియాల వెంకటరమణ, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే.వెంకట రమణ, అమర్తలూరు సుబ్బారావు, మిరియాల వెంకట రమణ, నారాయణ, పిచ్చయ్య, నాసరయ్య, అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల విమలమ్మకు నివాళి

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి మాతృమూర్తి ముత్తుముల విమలమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు టిడిపి ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారితో పాటు పలువురు కొమరోలు మండల టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

పాలకుల నిర్లక్ష్యం- రైతులకు శాపం

- గుండ్లకమ్మ కాలువలో పారని సాగునీరు
- నీటి కోసం మిరప రైతుల ఆందోళన
- కాలువ మట్టిని భోంచేసిన నేతలు
- ముందే చెప్పిన 'విశాలాంధ్ర'

గుండ్లకమ్మ కాలవ కట్టను చదును చేసిన దృశ్యం

గుండ్లకమ్మ కాలవ కట్ట

కాలువ కట్ట మట్టిని తవ్విన దృశ్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జిల్లా ప్రజల జలప్రధాయనిగా ఉన్న గుండ్లకమ్మ జలాశయం పాలకుల నిర్లక్ష్యంతో ఓటి మోత మోగుతోంది. ఈ ఏడాది ఒక పర్యాయం గేట్లు విరగడంతో సాగునీరంతా సముద్రం పాలైంది. అనంతరం గేట్లు తాత్కాలిక మరమ్మతులు చేసినా, రైతులకు సాగునీరు ఇవ్వడంపై పాలకులు దృష్టి సారించలేదు. దీంతో మిర్చి రైతులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా మిరప అత్యధికంగా గుండ్లకమ్మ కాలువల పరిధిలోనే సాగువుతోంది. ఈ ఏడాది ఈ కాలువల పరిధిలో ఇంచుమించు పదివేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. డిసెంబరులో వచ్చిన మాండస్ తుపాన్లో మిరప తోటలు దెబ్బతినప్పటికీ, అధిక పెట్టుబడులు పెట్టిన కొంతమంది రైతులు పంటను కాపాడుకున్నారు. తుపాను తర్వాత వర్షం ముఖం చాటేయ్యడంతో సాగునీటిపై రైతులు పూర్తిగా గుండ్లకమ్మ నీటిపైనే ఆధారపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నుంచి సక్రమంగా నీరు విడుదల కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కనీసం ఏప్రిల్ 15 వరకైనా సాగునీరు ఇస్తేనే పంటను కాపాడుకోగలమని రైతులు పేర్కొంటున్నారు. అయితే అధికారులు దీనిపై మీనమేషాలు లెక్కిస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలో 2.1 టీఎంసీల నీరున్నప్పటికీ, ఎప్పటి వరకు సాగునీరిస్తారో.. అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు.

రాచపూడిలో రైతుల ఆందోళన

గుండ్లకమ్మకు సాగునీరు విడుదల చేయాలని మిర్చి రైతులు సోమవారం రాచపూడి గ్రామంలో ఆదోళన చేపట్టారు. వాస్తవంగా రాచపూడి, దుద్దుకూరు, కృష్ణం రాజువారిపాలెం గ్రామాలు గుండ్లకమ్మ ఎడమ కాలువ పరిధిలో ట్రైలెండ్లో ఉంటాయి. అయితే ఈ గ్రామాల్లో మిరపసాగు అధికంగానే ఉంటుంది. పూర్తిగా గుండ్లకమ్మ నీటిపైనే ఆధారపడిన ఈ గ్రామాల రైతులు సాగునీటి కోసం అనివార్యంగా రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉంది.

సమస్యంతా కాలువలతో

ప్రస్తుతం గుండ్లకమ్మ జలాశయంలో 2.1 టీఎంసీల సాగునీరు ఉంది. ఇక సాగర్ ట్యాంక్ వాటర్ ప్రాజెక్టులోకి 500 క్యూసెక్ లు ఉంది. ఈ మేరకు ప్రాజెక్టులో నీటి లభ్యత అవసరాల మేరకు ఉన్నట్లే. అయితే కాలువలు సక్రమంగా లేవని దీంతో ట్రైలెండ్లో ఉన్న రాచపూడి వరకు నీరొచ్చే పరిస్థితి పై హామీ ఇవ్వలేని అధికారులు పేర్కోవడం

అధ్వానంగా కాలువలు

ప్రస్తుతం గుండ్లకమ్మ కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల నిండా జమ్ము, చిల్లచెట్లు పూడిక నిండి ఉంది. దీంతో నీరు ఎగువ నుంచి ట్రైలెండ్ వరకు రావాలంటే ఆలస్యం పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అదే విధంగా కాలువల కట్టలు కూడా బలహీనంగా ఉన్నాయని, దీంతో అధికమొత్తంలో నీరివ్వలేని పరిస్థితి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. 650 క్యూసెక్కుల నీరు విడుదల చేసినా తట్టుకొనేలా కాలువలు నిర్మించినా ప్రస్తుతం 200 క్యూసెక్కుల నీరు కూడా నిండా విడుదల చేయలేని పరిస్థితి ఉంది.

కాలువ కట్టలు భోంచేసిన నేతలు

గుండ్లకమ్మ ఎడమ కాలువల కట్టలను వివిధ పార్టీల నేతల ఏళ్లగా భోంచేస్తుండడంతో ఈ పరిస్థితి వచ్చింది. గుండ్లకమ్మ ఎడమ ప్రధాన కాలువ తవ్విన అధికారులు ఆ మట్టితో కట్టలు పోసి చదును చేయలేదు. కేవలం కాలువ వెంబడి రాశిగా పోసి వదిలేశారు. దీంతో మేరవలకు మట్టికావాల్సిన వారు ఈ మట్టిని తీసుకుపోవడం ఆనవాయితీగా మారింది. ఇక కాలువల వెండి ఉండే రైతులు కూడా కట్టలు తొలగించి పొలం సాగుచేసుకుంటున్నారు. దీంతో కట్టలు దెబ్బతిన్నాయి. ఈ మట్టి స్వాహా పర్వం బి. నిడమనూరు, పోతవరం, కండ్లగుంట గ్రామాల్లో అధికంగా ఉంది. బి.నిడమనూరులో ఓ దాల్మిల్ నిర్మాణంలో మెరక కోసం ఏకంగా ఏక్సకవేటర్ తో కట్టల మట్టిని ఇటీవల ఓ నేత తరలించుకపోయాడు. కట్టలు బలంగా లేకపోవడంతో ప్రస్తుతం నీరు సక్రమంగా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. నేతలు మట్టి తరలించుకు పోతున్నప్పుడు చోద్యం చూసిన అధికారులు, ఇప్పుడు రైతులకు మాత్రం సమాదానం చెప్పలేక పోతున్నారు. ఇప్పటికైనా కాలువ కట్టలు బలంగా చేసి జమ్ము తొలగిస్తేనే ప్రాజెక్టులోని నీరు కాలువల ద్వారా రైతుల పొలాలకు చేరుతుంది.

ముందే చెప్పిన 'విశాలాంధ్ర'

ఏడాది మార్చిచివరి వరకు గుండ్లకమ్మ నీరు అవసరం ఉంటుందని ముందే 'విశాలాంధ్ర' కథనాన్ని ప్రచురించింది. అధికారులు పరిస్థితిని అంచనా వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రైతులు రోడ్డుపై ధర్నా చేయాల్సి వచ్చింది. అప్పుడే పరిస్థితిని అంచనా వేసుకుని ఉంటే ఇప్పుడు రైతులకు ఇబ్బంది వచ్చేది కాదు ఇప్పటికైనా అధికారులు నీటిని విడుదల చేసి చివరి వరకు రైతుల నీరు అందించాలని కోరుతున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సీడీపీఓ పద్మావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండల పరిధి లో కేజీబివి జూనియర్ కాలేజీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేజీబివి ప్రిన్సిపాల్ తిరుమలదేవి అధ్యక్షత వహించారు. ఈ సందరర్భగా సీడీపీఓ మాట్లాడుతూ మహిళా సాధికారత సాదించాలి అంటే మహిళలు అన్ని రంగాలలో విద్య, వైద్యం, ఆరోగ్యం, రాజకీయం, టెక్నాలజీ, బ్యాంకింగ్ రంగాలలో రానించగలిగినప్పుడు మహిళలు సాధికారత సాధించినట్లు అన్నారు. స్త్రీ అంటే ఆదిశక్తి, స్త్రీ అంటే ప్రకృతి, స్త్రీ అంటే ఓర్పు, నేర్పు, అమ్మగా, ఆలిగా, అక్కగా, చెల్లిగా, ఆత్మీయతతో అనురాగాన్నిపంచే అమృత మూర్తి మహిళా నీకు వందనం మహిళ కనులు తెరిచిన నుండి బంధం కోసం, బాధ్యత కోసం కుటుంబం కోసం, శ్రమిస్తూ మానవునికి జన్మనిచ్చింది. స్త్రీ లేనిది మానవ జన్మ లేదు, ఆకలేస్తే అన్నపూర్ణ, అరాచకం చేస్తే ఆదిశక్తి అమ్మ కంటే ఎక్కువ ఎవరున్నారు. ఈ కార్య క్రమంలో ఎంఇఓ పి.ఆంజనేయులు, యర్రగొండపాలెం ఎస్సై కోటయ్య, సార్డ్ సంస్థ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

'వెలిగొండ'లో కార్మికుడి మృతి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద గల వెలుగొండ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఓ కార్మికుడికి ప్రమాదవశాత్తు మీద రాయి పడడంతో కార్మికుడు మృతి చెందిన సంఘటన జరిగింది. అందిన సమాచారం కొరకు బీహార్‌కు చెందిన అబిద్ హుషన్ (23) సొరంగ మార్గంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు రాళ్లు విరిగి పడి, అతనికి గాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మృతి చెందాడు. దోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమాన అవకాశాలతో సాధికారత

విశాలాంధ్ర-ముండ్లమూరు : సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా అవకాశాలు కల్పించాలని, తద్వారా అన్ని రంగాల్లో సాధికారత సాధిస్తారని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో బుధవారం వైకెపి ఎపిఎం టీ హనుమంతరావు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి హాజరైనారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఒక ఆడపిల్లను చదివించాలని, 18 ఏళ్లు నిండే వరకు వివాహం చేయవద్దని సూచించారు. బాల్య వివాహాల పట్ల పలు అనర్థాలు కలుగుతాయని ఈ విషయం తెలిసినప్పటికీ పలువురు తల్లిదండ్రులు తమ కుమార్తెలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం పట్ల పూర్తి అవగాహన, భవిష్యత్తుపై ఒక అంచనాకు వచ్చిన తరువాతే వివాహం చేయాలని సూచించారు. అనంతరం ఎంపీపీ సునీతను పూలమాలలతో దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకెపి సిబ్బంది మోహన్‌రావు, గురవయ్య, అకౌంటెంట్ జి మార్తమ్మ పాల్గొన్నారు.

'క్విస్' ఫార్మసీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ మహిళా సాధికారత సెల్ వారి సౌజన్యంతో ఏన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారంతో ముగిశాయి. కార్యక్రమములో ముఖ్య అతిథిగా క్విస్ కాలేజీ అఫ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి, ప్రొఫెసర్ డాక్టర్ సి హెచ్ హిమ బిందు పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారన్నారు. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్య సమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారన్నారు. ఈ సంవత్సరం థీమ్ . లింగ సమానత్వం కోసం ఆవిష్కరణ, సాంకేతికత అనే అంచమును ప్రస్తావించారు అని తెలియజేసారు. ప్రతిభ కనపరిచిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణా మూర్తి మాట్లాడుతూ "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, క్విస్ విద్య సంస్థలలో పనిచేసే మహిళలకు నేను హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. మన కాలేజీ అబిరుద్దిలో సంవత్సరాలుగా వారు చేసిన కృషికి కృతజ్ఞతలు." అనే సందేశాన్నిచ్చాడు.. అనంతరం ముఖ్య అతిధి కి సత్కారము చేసారు. ఈ కార్య క్రమములో కమిటీ సభ్యులు మౌనిక, దీప్తి, భార్గవి, డా.బి.రేవతి, పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా అధికారులు జిల్లా ఎస్పీ మల్లికగర్గ్‌ని కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా ఎస్పీ కేకును కట్ చేశారు. ఎస్పీని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వశక్తిపై ఆధారపడి సమాజంలో గౌరవనీయమైన స్థానానికి చేరుకోవాలని మహిళా ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో పురుషులతో సమానంగా మహిళలు పని చేయడం గొప్ప విషయమని,స్త్రీలు తమలోని సహజమైన సృజనాత్మకతను సద్వినియోగం చేసుకోవాలని, ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించు కొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఆరోగ్య సంరక్షణ పట్ల మహిళలు తగినంత శ్రద్ధ వహించాలని, క్రమబద్ధమైన వ్యాయామం ద్వారా ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వాన్ని పరిరక్షించుకోవాలని, శారీరికంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే నిర్దేశిత లక్ష్యాలను సాధించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏఓ యం.సులోచన, మహిళా ఎస్సైలు కె.దీపికా, ఫిరోజ్ ఫాతిమా, బి.అజిత, కృష్ణపావని, శ్రావ్య, డిపిఓ సూపరింటెండెంట్ సత్యవాణి, శైలజ, భాను, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యసాధన కోసం ఇష్టంతో చదవాలి
ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : బాధ్యతగా ప్రణాళిక బద్ధంగా ఇష్టముతో చదివితే ఎంతటి విజయాన్ని అయినా సొంతం చేసుకోవచ్చుని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శ్రీ వెంగమాంబ జూనియర్ కళాశాల విద్యా సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ప్రిన్సిపాల్ షేక్ షమీర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో పెద్దలు గురువులు సలహాలతో మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఉన్నత విద్యతో ఉన్న స్థానాల్లో ఉన్నప్పుడే ఎంతో కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కలలు సహకారం అన్నారు. ప్రిన్సిపాల్ సమీర్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ఏలూరు సుబ్బారావు ఆదేశాలతో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్యుత్ తో పాటు పుస్తకాలను కూడా అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ముఖ్య అతిథులను కళాశాల అధ్యాపకులు సత్కరించింది. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, ఆల్ఫా హైస్కూల్ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-పామూరు : తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మండలంలో ముమ్మరముగా సాగుతుంది. ఎన్నడు లేని విధంగా సాధారణ ఎన్నికలకు దీటుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు గెలుపే ధ్యేయముగా ఇంటింట ప్రచారంలో నాయకులు మునిగి పోయారు. టిడిపి వైసిపి నాయకులు 2024లో జరుగు శాసనసభ ఎన్నికలకు ఈ నెల 13వ తేదీన జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా తీసుకున్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత, పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఉద్యోగ భద్రత యువతకు ఉపాధి కల్పన కోసం వైసిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి నాయ కత్వంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. అబూత కల్పనలతో ఉద్యోగ యువతను వైసీపీ ప్రభుత్వం మోసగి స్తున్నదని, జాబ్ క్యాలెండర్ లేదు, జీతాలు ఎప్పుడు వస్తాయో అర్థం కాని పరిస్థితుల్లో ఉద్యోగులు ఉన్నారని, ఉద్యోగ భద్రత, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే నారా చంద్రబాబు నాయుడును మరలా ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని టిడిపి మండల కమిటీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలములో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. వైసిపి టిడిపి పార్టీలకు దీటుగా బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగిస్తున్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి ఉపాధ్యాయులు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రచారం చేపట్టాయి.

తాళ్లూరులో భారీ చోరీ
66 సవర్ల బంగారం, 4 లక్షల నగదు అపహరణ, క్లూస్ టీం పరిశీలన

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు వేసి ఉన్న ఇంటిలోనికి చోరులు ప్రవేశించి భారీ దొంగతనానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రమైన తాళ్లూరులో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామ నడిబొడ్డున రామాలయం పక్కన నివాసముంటున్న చందోలు శ్రీనివాసరావుకు చెందిన ఇంటి మొదటి అంతస్తులోకి దొంగలు చొరబడి ఇంటి తలుపులు తెరిచి ఇంటిలో బీరువాలు తదితర వాటిని పగలగొట్టి 66.2 సవర్ల బంగారం, 4 లక్షల రూపాయల నగదును అపహరించుకు పోయారు. చందోలు శ్రీనివాసరావు కుటుంబం మంగళవారం రాత్రి సింగరకొండ తిరణాలకు వెళ్ళగా చోరులు చోరీకి పాల్పడ్డారు. తదుపరి కుటుంబ సభ్యులు వచ్చి చూడగా చోరీకి గురైన విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై బి ప్రేమ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తమ సిబ్బందితో పూర్వాపరాలు పరిశీలించారు. తదుపరి దర్శి సిఐ రామకోటయ్య, ఒంగోలు క్లూస్ టీం ఎస్సై శరత్‌బాబు తమ సిబ్బందితో వచ్చి వేలిముద్రల సేకరణ కార్యక్రమం చేపట్టారు. చోరీపై విచారణ జరిపి త్వరలోనే చోరులను పట్టుకుంటామని సిఐ రామకోటయ్య ఇంటి వారికి భరోసా ఇచ్చారు. స్థానిక ఎస్సై బి ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

వివాహ వేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పుల్లారెడ్డిపల్లె గ్రామంలో వడ్డీ వెంకట రామిరెడ్డి పద్మావతిల కుమార్తె శివ సౌమ్య మరియు సత్యనారాయణరెడ్డిలకు జరగనున్న వివాహా కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సందడిగా హోలీ సంబరాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : చిన్నా.. పెద్ద అన్న తారతమ్యాలు మరిచి అందరూ సరదాగా ఆనందమే ఆకాశమై ఉత్సాహాన్ని నింపే మరో వసంతమే హెూలీ పండుగను బుధవారం మండలంలోని పలు గ్రామాలలో యువతి యువకులు చిన్నారులు కలిసి రంగురంగుల నీళ్లతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఉత్సాహంగా గులాములు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. వ్యాపారాలు చేసుకుంటూ పలు గ్రామాల్లో స్థిరపడిన రాజస్థానీ వాసులు హెూలీని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులకు సెలవులు కావడంతో పిల్లలు బృందాలుగా బృందాలుగా ఏర్పడి వీధుల్లో పరుగులు తీస్తూ ఉత్సాహంతో ఉప్పొంగిపోతు ఆనంద డోలికల్లో మునిగితేలారు.

టీడీపీ నేత హజరత్ మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునిపాడు గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త షేక్ హజరత్ అనారోగ్యముతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి షేక్ హజరత్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,గంటా శ్రీనివాసులురెడ్డి (బెంగళూరు) రైల్వే కాంట్రాక్టర్),మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, టీ.వీరనారాయణ రెడ్డి,గంటా వెంకటేశ్వరరెడ్డి, చిన్నపరెడ్డి,వై.నారాయణరెడ్డి, షేక్ తిరుపాలు,షేక్ కమల్, గంటా రవీంద్రారెడ్డి,షేక్ ఖాదర్ బాషా, హరినాథ్‌రెడ్డి, ఆది నారాయణరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎంపీపీ వాకాకు ఘనసన్మానం

విశాలాంధ్ర-మర్రిపూడి : మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డిని వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ వింగ్ జోనల్ ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి బుధవారం స్థానిక ఎంపీపీ ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్ఆర్సిపి పంచాయితీ రాజ్ వింగ్గా వెంకటరెడ్డి నియమించడం అభినందనీయమని ఆయన అన్నారు. తనపై నమ్మకం ఉంచి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు తమకి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదిరి భాస్కర్, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, వాకా సుబ్బారెడ్డి టీ నర్సారెడ్డి, ఎస్ సాంబశివరావు, రమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సేవలు నిరుపమానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందించేంది సింహభాగం మహిళలే అని, వారి సేవలు నిరుపమానం అని, మహిళా సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో ముందుం టామని జిజిహెచ్ సూపరెండెంట్ డా భగవాన్ నాయక్ అన్నారు. సమయ పాలన పాటిస్తూ ఇంటా బయట మీ విధులను నిర్వర్తిస్తున్నారని ఆయన వారి సేవలను కొనియాడారు. మహిళల ప్రతిభా పాటవాలను వారి శక్తిని గుర్తించి చర్చించేందుకు మహిళా దినోత్సవం ఒక వేదికగా ఉపయోగపడుతుందిని సూపరె ండెంట్ అన్నారు. ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో (జిజిహెచ్) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నర్సింగ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను సూపరెండెంట్ ముఖ్య అతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె మంజోష్ అధ్యక్షతన వహించారు. ఈ వేడుకలకు అతిథిగా విచ్చేసిన డా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఇపుడు అన్ని రంగాల్లో మహిళలు శక్తిగా ఎదుగుతున్నారని, వైద్య రంగంలో ఎక్కువ మంది మహిళలే సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళా సిబ్బంది విధుల్లో ఉన్నప్పుడు వారి పిల్లల కోసం డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసే అలోచన చెయ్యాలని ఆయన సూచించారు. సి ఎస్ ఆర్ ఎం ఓ డా చైతన్య వర్మ మాట్లాడుతూ మహిళలను చూసే ధృక్పథంలో మార్పు రావాలని సృష్టికి ప్రతి సృష్టి చేసిన శక్తి ఆడవారికి మాత్రమే ఉందని ఆయన అన్నారు. నర్సింగ్ సూపరెండెంట్ లు బి. సంపూర్ణమ్మ, గంగమ్మ, విజయలక్ష్మీ తదితరులు నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తుచేసుకున్నారు. మహిళా సిబ్బంది ఇంట్లో బాధ్యతలు నిర్వర్తిస్తూ అన్ని షిఫ్టుల్లో రోగులకు సేవలు అందిస్తున్నారని, ఖచ్చితమైన సమయపాలన పాటించడం ద్వారానే బాధ్యతగా పని చెయ్యగలుగుతామని, అందరి సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమని వీరు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన సూపరెండెంట్ భగవాన్ నాయక్ వేడుకలను ప్రారంభించారు. ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ నర్సులకు ప్రశంసా పత్రాలను సూపరెండెంట్ చేతుల మీదగా అందించారు. మహిళా దినోత్సవ వేడకలను పురస్కరించుకుని నిర్వహించిన ఆట విడుపు ఆటల పోటీలు, పాటలు, టగ్ ఆఫ్ వార్, వీల్ ఛైర్ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు అంద జేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్సింగ్ అసోసి యేషన్ కార్యదర్శి ఉదయలక్ష్మీ, వైస్ ప్రెసిడెంట్ వందనాదేవి, బత్తుల విజయ్ కుమార్, హనుమంతు, రమణా నాయక్, జానీ భాషా, మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

నరసింహస్వామి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-మర్రిపూడి : వృదుల గిరిలో రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా కమనీయంగా జరిగింది. వైఖాన ఆగమ శాస్త్ర ప్రకారం వేద పండితులు పరాంకుశం ప్రసాద ఆచార్యులు, నారాయణ రమణా చార్యులు ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత ఎదుర్కోల ఉత్సవం వైభవంగా నిర్వహించగా పక్క జన సందో హం కనులకింపుగా భక్తిశ్రద్ధలతో తిలకించారు అనంతరం స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో రాష్ట్ర నుండి జన సందోహం తరలి రాగా వృద్ధుల గిరి కిటకిటలాడింది కళ్యాణ ఉత్సవంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్, కుప్పం ప్రసాదు, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు జంట వెంకట్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నా రు.అంతకు ముందు రోజు ఎమ్మెల్యే బాల వీరాంజనేయులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బందులు లేకుండా పాలకవర్గం మరియు అధికారులు ఏర్పాటు చేశారు.

తిరునాళ్ల ఉండి ఆదాయం
రూ.6లక్షల 98 వేల788

వృద్ధుల గిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా ఉండి ఆదాయం 6,98,788 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో బి శ్రీనివాసరావు తెలిపారు. గత ఏడాది కానుక రూపంలో7 లక్షల54 వేల788 రూపాయలు ఆదాయం వచ్చిందని గత ఏడాది కంటే ఈ ఏడాది ఆదాయం తక్కువ అని తెలిపారు.

'భారత్ బచావో' జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 11,12వ తేదీల్లో ఢిల్లీలో జాతీయ సదస్సు జరగనుంది, ఈ సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను స్థానిక మంచి పుస్తకం షాపు దగ్గర వివిధ ప్రజా సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలిసుధాకర్ రావు మాట్లాడుతూ నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మనువాద ఫాసిస్టు విధానాలను అమలు జరుపుతూ అన్ని వర్గాలపై దాడులకు పూనుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్డి, స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మరియు మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు తోరటి ఆనంద్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ఎం జార్జి, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఎఎల్ ప్రసాద్, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు లింగా వెంకటేశ్వర్లు, ప్రజాస్వామ్య వాదులు ఆవుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'నల్లూరి'లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు

ఎఫ్ఎఫ్ఐ అర్ఫన్ చిల్డ్రన్ హోం ఆర్గనైజర్ ప్రత్యూషను సన్మానిస్తున్న హాస్పిటల్ సిబ్బంది

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక నల్లూరి నర్సింగ్ హోమ్ నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించామని నల్లూరి నర్సింగ్ హోం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాతులూరి నరసింహమూర్తి తెలియ జేశారు. ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని మహిళా సాధికారత సాధించే దిశగా నడిపించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని తెలియజేశారు. నల్లూరి నర్సింగ్ హోమ్ ఎండి డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ 1908వ సంవత్సరంలో న్యూయార్క్ లోని మహిళలు తమ డిమాండ్ల కోసం పోరాడారని, అమెరికాలోని సోషలిస్టు పార్టీ 1909వ సంవత్సరంలో మార్చి 8వ తేదీన జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందని తెలియజేశారు. మహిళలు తమ కుటుంబం కోసం సమాజం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లూరి హాస్పిటల్ నందు స్త్రీలకు ప్రత్యేకంగా ప్యాకేజీలు రూపొందించినట్లు తెలియజేశారు.ఈనెల మార్చి 31 వరకు స్త్రీలకు గైనిక్ విభాగం నందు ఉచిత ఓపి నిర్ణిత పరీక్షలపై 50% డిస్కౌంట్ నార్మల్ డెలివరీ రూ.15వేలు,సిజరిన్ రూ.25 వేలకే సింగిల్ రూమ్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలియజేశారు.ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ నల్లూరి అరుణ రావు మాట్లాడుతూ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సమాజ స్థాపనలో స్త్రీ యొక్క కాంట్రిబ్యూషన్ కూడా ఎంతో ఉందని తెలియజేశారు.గత 43 సంవత్సరాలుగా నల్లూరి నర్సింగ్ హోమ్ నందు గైనిక్ విభాగంలో అత్యంత ఆధునికమైన వసతులతో కూడిన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.ఇప్పటివరకు రూ.15 వేలకు పైగా నార్మల్ డెలివరీలు రూ.20వేల కు పైగా శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలియజేశారు.ఎఫ్ఎఫ్ఐ ఆర్ఫన్ చిల్డ్రన్స్ హెూమ్ ఆర్గనైజర్ ప్రత్యూష అనాధ పిల్లలకు చేస్తున్న సేవల కు గాను నల్లూరి నర్సింగ్ హోమ్ తరపున ఆమెను ఘనంగా సత్కరించి, ఆర్ఫన్ చిల్డ్రన్స్ హోమ్ కు రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సోషల్ సర్వీస్ లో నేషనల్ అవార్డు పొందిన కోమట్ల త్రినాథ్ రెడ్డిని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఆయన చేతుల మీదగా ప్రత్యూషని ఘనంగా సత్కరించారు. నేషనల్ అవార్డు గ్రహీత కోమట్ల త్రినాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని, మహిళా సాధికారత సాధించడానికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లూరి నర్సింగ్ హోమ్ సీఈవో నల్లూరి నీరజ్, డాక్టర్ బేరి ఆంజనేయులు రెడ్డి డాక్టర్ స్నేహప్రియ, డాక్టర్ నల్లూరి దీప్తి, డాక్టర్ దివ్యభారతి, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగ పురోగతిలో ఏపీ : ఎమ్మెల్యే కేపీ వెల్లడి

విశాలాంధ్ర-మార్కాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయలతో వివిధ పరిశ్రమలు రానున్నాయని తద్వారా ఆరు లక్షల మంది యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఈ నెల 3,4 తేదీల్లో విశాఖపట్నంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కార్యక్రమం విజయవంతాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ బుధవారం క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలైన రిలయన్స్ అధినేత అంబాని, ఆదాని, కుమారమంగళం తదితరులు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా విశాఖలో గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమం విజయవంతం అయ్యిందని అన్నారు. 13 లక్షల కోట్ల రూపాయలతో కుదుర్చుకున్న ఎంఓయులు త్వరలో కార్యరూపం దాల్చనున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణాధ్యక్షులు, మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, దారివేముల హర్షితబాబి, దూదేకుల ప్రసాద్, ఎం సిరాజ్‌బేగ్, సచివాలయం, గృహ రథ సారధుల పట్టణ ఇన్‌ఛార్జి పత్తి రవిచంద్ర పాల్గొన్నారు.

విటలాపురం వద్ద రోడ్డు ప్రమాదం

ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇసుక లారీ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని విఠలాపురం గ్రామం వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం విఠలాపురం గ్రామ శివారులో గల చిలకలేరు నుండి ఇసుకను తీసుకు వెళుతున్న లారీ దాని ఎదురుగా విఠలాపురం మలుపు వద్ద వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న బీహార్ కు చెందిన విశాల్ ,దీపక్ కుమార్ లకు తీవ్ర గాయాలయ్యాయి. పనుల నిమిత్తం బీహార్ నుండి విఠలాపురం గ్రామంలో నివాసం ఉంటూ పనులు నిర్వహించు కుంటున్న విశాల్, దీపక్ కుమార్ ఈ ప్రమాదంలో గాయ పడ్డారు. విశాల్‌కు కాలు, దీపక్ కుమార్ కు రెండు చేతులు దెబ్బతినడంతో హుటాహుటిన స్థానికులు తాళ్లూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు వారిని 108 వాహనంలో ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫోన్ కాల్‌కు స్పందించి 108 వాహనంతో వారి రక్షణకు కృషిచేసిన సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కొనకనమిట్ల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఇందిరా క్రాంతి పదం ఏపిఎం గోపాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఇందిరా క్రాంతి పదం కార్యాలయంలో ఏపీఎం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ సభలో మాట్లాడారు మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వము పలు సంక్షేమ పథకాలను నేరుగా మహిళలకే అందజేయడం జరుగుతుందన్నారు మహిళలు గ్రూపుల అభివృద్ధిలో భాగస్వాములై ఆర్థికంగా ఎదగాలని కోరారు రిలయన్స్ ఫౌండేషన్ మరియు కొనకనిమెట్ల సహజ గ్యాస్ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దీనమ్మ అకౌంటెంట్లు నాగమణి అరుణకుమారి వివోఏ భాగ్యలక్ష్మిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

తాళ్లూరు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కేటా యించాలన్నారు. సిహెచ్ఓ జి ప్రభావతి, ఎస్ మిరియం, ఏ నాగా ర్జున, ఆశ వాలంటీర్లు సిహెచ్ పుష్ప, డి.దీపిక, డి రమా దేవి, ఏ నాగకుమారి, బి కోటేశ్వరమ్మ, ఎం శిల్ప పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని భాష్యం మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక జవహర్ హాస్పి టల్‌లోని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శారదా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సమాజంలోను కుటుంబ వ్యవస్థలో స్త్రీల ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు అనంతరం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులచే విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అమ్మ క్యాంటీన్ నిర్వాహకులు వెల్లంపల్లి రంగారావు యోగా గురువు డి సురేంద్ర స్కూల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

"మహిళా శక్తి లోకానికి వెలుగు

చీమకుర్తి పట్టణంలోని నారాయణ విద్యాసంస్థల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు హెూలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామ విఆర్ఓ శ్రీమతి సి.హెచ్. రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై రామకృష్ణ మాట్లాడుతూ స్త్రీలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు బాలికల చదువులతో పాటు సమాజంలో స్త్రీల రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. హెూలీ పండుగవలె విశేషముగా అన్ని రంగుల కలయికలతో కలబోసినట్లు ఉండాలని వివరించారు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం కానీ కుటుంబమైన అన్ని రంగాల్లో ముందు ఉంటుందని సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయురాలు బక్క మేరీ విజయ్ కుమారికి శు

భాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశం, కుటుంబం ఆర్థికంగా సామాజి కంగా అన్ని విధాల పరిపుష్టి సాధించాలంటే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్త్రీలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం ఉండాలని అలా లేని ఎడల ఆదేశం వెనకబడి పోతుందని ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉన్న రోజులలో స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించకపోతే ఆయన పదవిని సైతం తునప్రాయంగా వదిలేశారని అన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: మహిళల సాధికారతలో చదువు ప్రముఖ పాత్ర పోషిస్తుందంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటంలో మహిళలదే కీలక పాత్ర అంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ పేర్కొన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో ఏపీయం జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమలో ఎంపీపీ ఉషామురళీ, ఏపీయం వెంకటేశ్వర్లు, నోడల్ స్టోర్

పెద్దదోర్నాల :

మేనేజర్ ఎఫ్రాయిమ్, సీసీలు, విఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉపాధి కూలీలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి విశ్వరూప ఆచారి, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొమరోలు : మహిళా మండలి సమైక్య భవనంలో మహిళా అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్యను ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మహిళా విఓఏలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సీఎస్‌పురం : అయ్యలూరివారిపల్లి గ్రామంలో గ్రామ మహిళలు, పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్‌ని సన్మానించడం జరిగింది. అదేవిధంగా సర్పంచ్ భారతి నారాయణరెడ్డి గ్రామంలోని వార్డు మెంబర్స్‌కు ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయినా అంగన్వాడి, ఆశా కార్యకర్తలకు ఆయాలకు, స్కూల్ ఆయాలకు, పొదుపు వాలంటీర్‌లకు శాలువాలతో సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సర్పంచ్ తెలియచేశారు. గ్రామంలోని స్వీట్స్ పంచుకొని సంతోషంతో, ఒకరికొకరు అభినందలను తెలియచేసుకున్నారు. సర్పంచ్ భారతి నారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొని విజయంతం చేశారు.

మద్యాన్ని పాలకులు ఆదాయ వనరుగా చూడటం సిగ్గుచేటు

-స్త్రీ విముక్తి సంఘటన సభలో వక్తలు

విశాలాంధ్ర-ఒంగోలు : మహిళలపై హింసను పెంచుతూ, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తూ, సమాజాన్ని నేరగ్రస్తం చేస్తున్న మద్యాన్ని పాలకులు ఆదాయ వనరుగా భావించడం సిగ్గుచేటని బొమ్మరిల్లు వ్యవస్థాపకులు పి రాజ్యలక్ష్మి అన్నారు. స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా స్థానిక ఈమనిపాలెంలో జరిగిన మహిళా సభలో మాట్లాడుతూ మద్యం వల్ల నైతిక విలువలు లేని సమాజం తయారైందని, దీనికి మొదటి బాధితురాలు స్త్రీ అని, కాబట్టి మద్యానికి వ్యతిరేకంగా మరోసారి మనందరం కలిసి ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సభలో ఏపీటీఎఫ్ జిల్లా నాయకు రాలు కామ్రేడ్ తిరుమల మాట్లాడుతూ మార్చి 8 ఉత్సవం కాదని, శ్రామిక మహిళల పోరాట దీక్ష దినమని స్పష్టం చేశారు. సభకు అధ్యక్షత వహించిన స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి.శాంతకుమారి మాట్లాడుతూ నిర్భయ, దిశ, బిల్కిస్ బానోలు కేవలం ఉదాహరణలు మాత్రమేనని, వాస్తవా నికి ప్రతి మహిళ వేధింపులు, వివక్ష ఎదుర్కొంటుందని, దీనికి ఉద్యమాలే పరిష్కారమని స్పష్టం చేశారు.ఇంకా ఈ సభలో రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్ లలిత కుమారి, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకులు కామ్రేడ్ సుజాత, ఏపీటీఎఫ్ నాయకులు కామ్రేడ్ స్రవంతి తదితరులు మాట్లాడారు.

ప్రసూతి మహిళలకు ఉచిత ఓపి, అన్ని రకాల పరీక్షలకు 50శాతం రాయితీ

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక కిమ్స్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ మమిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మహిళా వైద్యులు, సిబ్బంది కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది మహిళా దినోత్సవాన్ని ఆవిష్కరణ మరియు సాంకేతికతలో లింగ సమానత్వం అనే నినాదంతో ప్రపంచ వ్యాపితంగా నిర్వహిస్తున్నారన్నారు. హాస్పిటల్ సిఎవి అంకిరెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 4 నుండి 20 వరకు స్త్రీ వైద్య విభాగం మరియు ప్రసూతి మహిళలకు ఉచిత ఓపితో పాటుగా, అన్ని రకాల పరీక్షలకు 50శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. అనుభవం కలిగిన గైనకాలజీ విభాగంలో ప్రెగ్నెన్సీ డెలివరి, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, నార్మల్ డెలివరి, సీజేరియన్ సర్జరీలు, లెపరోస్కోపిక్ సర్జరీలు, పెయిన్‌లెస్ డెలివరీలు అతితక్కువ ఖర్చుతో అందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ కల్పన గింజుపల్లి, డాక్టర్ సుజనీ సుంకర, డాక్టర్ జి విజయలక్ష్మీ, డాక్టర్ బి హైందవి, డాక్టర్ పి సింధూర,డాక్టర్ బిఎస్‌జి శైలజ, డాక్టర్ టి అనూష,సీనియర్ డైటీషియన్ అరుణప్రియ, నర్సింగ్ సూపరిండెంట్ రజని, ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్ కె రాధిక తదితరులు పాల్గొన్నారు.

విద్యే విలువైన ఆస్తి, విద్యతోనే మహిళా సాధికారత సాధ్యం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : విద్యే విలువైన ఆస్తి అని, విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.భారతి అన్నారు. స్వశక్తితో నిలబడేలా, స్వీయ నిర్ణయం తీసుకునేలా ప్రతి మహిళ ఎదగాలని ఆమె ఆకా ంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డి.ఆర్.డి.ఏ, మెప్మా ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్.ఏ.ఎస్.దినేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్యామ్ బాబుతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవడంతో పాటు సామాజికంగానూ, ఆర్థికంగానూ మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి మహిళా ఉన్నత విద్యా వంతురాలు కావాలని ఆమె పిలు పునిచ్చారు. 19 ఏళ్ల వయసులోనే తల్లి దండ్రులు తనకు పెళ్లి చేశారని, తర్వాత ఇద్దరు బిడ్డలు పుట్టడంతో చదువుకో లేకపోయానని ఆమె చెప్పారు. అనంతరం దూర విద్య ద్వారా 32 ఏళ్ళ వయసులో న్యాయ విద్యను అభ్యసిం చానని, తదుపరి న్యాయవృత్తిలో స్థిరపడ్డానని తెలిపారు.

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మార్కాపురం పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్యలు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్ అలీబేగ్ ఆధ్వర్యంలో మహిళల చేత కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ సాయిబాబు, శ్రీ ఓం సాయి వికాస్ విద్యానికేతన్ కరస్పాండెంట్ పానుగంటి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వై చలమయ్య, వికాస్ స్కూల్లో ప్రిన్సిపాల్ కె రంగయ్యల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మునిసిపల్ కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో, స్నేహ నాట్య కళామండలి ప్రిన్సిపాల్ ప్రతిమ సునీల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కృష్ణంశెట్టిపల్లెలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను మన స్నేహ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ముంతాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరము ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమానత్వం కోసం, సమానమైన పనికి సమాన వేతనం కోసం, పని చేసే స్థలాలలో భద్రత కోసం, నిర్దిష్టమైన సమయపాలన కోసం, ఓటు హక్కు కోసం పిడికిలి బిగించి ఉద్యమంగా పోరాడిన మహిళా శక్తికి చరిత్రలో చెరగని ముద్ర వేసిన రోజు ,ఆంక్షల కంచెల అడ్డు తొలగించుకొని, ఆత్మ విశ్వాసం నింపుకొని, ఆకాంక్షల అంచులుచేరుకోవాలని ముక్తకంఠంతో విప్లవానికి శ్రీకారం చుట్టి ప్రదర్శన నిర్వహించిన వందేళ్ల నాటి విప్లవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడానికి ఏటా మార్చి 8న "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" జరుపుకుంటారని తెలిపారు.